# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 164 శనివారం 27-04-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.


సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఆ పార్టీలో ఆ ఒక్క నేత రూటే సపరేటు..!



హైదరాబాద్: అన్నీ పార్టీల నేతలంతా ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎర్రని ఎండలో గడపకు గడపకు తిరుగుతుంటే, ఆ పార్టీనేతలు మాత్రం ఆ నేతను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అసమ్మతిని చల్లార్చి అలక మానిపించేందుకు అష్టకష్టాలు పడుతున్నారట. కానీ ఏం లాభం ఆ నేత మాత్రం అస్సలు తగ్గేదే లే.. నా రూటే సపరేట్ అంటూ పార్టీకి, బరిలో ఉన్న పార్టీ అభ్యర్థికి మూడు చెరువులు నీళ్లు తాగిస్తున్నాడట.నామినేషన్ పర్వం ముగిసింది.. ప్రచార పర్వం మొదలైంది. అసమ్మతి నేతలను దారికితెచ్చుకునే పర్వం కూడా సాగుతోంది. ఒక్కొక్కరుగా దారికొస్తున్నా ఆ పార్టీలో ఆ ఒక్క నేత మాత్రం నా దారి నాదే.. అస్సలు మీ దారికి రానంటూ పోపోమంటున్నాడు. అన్నీ పార్టీల నేతలంతా ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎర్రని ఎండలో గడపకు గడపకు తిరుగుతుంటే, ఆ పార్టీనేతలు మాత్రం ఆ నేతను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అసమ్మతిని చల్లార్చి అలక మానిపించేందుకు అష్టకష్టాలు పడుతున్నారట. కానీ ఏం లాభం ఆ నేత మాత్రం అస్సలు తగ్గేదే లే.. నా రూటే సపరేట్ అంటూ పార్టీకి, బరిలో ఉన్న పార్టీ అభ్యర్థికి మూడు చెరువులు నీళ్లు తాగిస్తున్నాడట. ఇంతకీ ఎవరా అసమ్మతి నేత.. ఏంటా దారి తప్పిన కథ..?ఆదిలాబాద్.. ఎండలు ముదిరి నిప్పుల వర్షం కురిసినట్టు ఇక్కడి వాతవరణం కనిపిస్తుంటే, అంతకు మించి అన్నట్టుగానే ఇక్కడి రాజకీయ వాతవరణం మారుతోంది. నామినేషన్ల పర్వం ముగియడంతో ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకునేందుకు నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా సుడిగాలి పర్యటనలతో దూసుకెళుతున్నారు ఇక్కడి నేతలు. కానీ ఇక్కడి కాషాయ పార్టీలో మాత్రం సీన్ మరోలా ఉందన్న టాక్ నడుస్తోంది.ఎన్నికలకు ఇంకా మూడు వారాలు కూడా లేని ఈ సమయంలో ఇక్కడి కాషాయ దళంలో అసమ్మతి మళ్లీ భగ్గుమంటోంది. బరిలో ఉన్న కాషాయ అభ్యర్థికి ఏసీలోను చెమటలు పట్టే పరిస్థితిని తెస్తుందంట. కారణం ఈ పార్లమెంట్ పరిధిలో గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు కలిసినట్టుగానే కలిసి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. అయితే జిల్లాకు చెందిన ముఖ్య నేత మాత్రం కినుక వహించి తిరుగుతున్నారట. అభ్యర్థి ప్రకటన నుండి పార్టీకి దూరంగా ఉంటూ, నా దారి నాదే అన్నట్టుగా వ్యవహరిస్తున్న ఎంపీ సోయం బాపురావు వ్యవహార శైలి నేతల్లో గుబులు పుట్టిస్తోంది.నెల రోజులుగా మౌనం దాల్చిన సోయం బాపురావు నా రూటే సపరేట్ అంటూ తనదైన స్టైల్ లో అభ్యర్థికి షాక్ ల షాక్ ఇస్తున్నాడట. గెలిపే లక్ష్యంగా కాషాయ క్యాడర్ గడపగడపకు ప్రచారం చేస్తున్నా, బీజేపీకి ఆదివాసీ గూడాల నుండి ఆ స్థాయి మద్దతు రావడం లేదట. కారణం సోయం బాపురావు నిర్ణయమే అని టాక్ బలంగా రీసౌండ్ ఇస్తోందట. కారణం ఆయన బీజేపీ అభ్యర్థి గోడెం నగేష్ కు కాకుండా మరోసారి ఆదివాసీ నేతకు జైకొట్టడమే అని తెలుస్తోంది. ఎంపీగా మరోసారి సీట్ దక్కకపోవడంతో అలక బూనిన సోయం బాపురావు, నెల రోజులుగా పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.



## జమ్మూ సహా పలు రాష్ట్రాల్లో

◆ త్రిపుర-ఛత్తీస్‌గఢ్‌లో అత్యధిక ఓటింగ్

# రెండో దశ పోలింగ్..

**ఢిల్లీ:** దేశవ్యాప్తంగా రెండోదశ పోలింగ్ కొనసాగుతోంది. 13 రాష్ట్రాల్లో 88 లోక్‌సభ స్థానాల్లో ఓటేసేందుకు ఉదయం 7 గంటల నుంచే బారులతీరారు. కేరళలో మొత్తం 20 స్థానాలకు పోలింగ్ కొనసాగుతోంది.ఏప్రిల్ 19న మొదటి దశ ఎన్నికల్లో భాగంగా 102 స్థానాలకు పోలింగ్ జరిగిన తర్వాత రెండో దశ ఓటింగ్ ఇవాళ అంటే ఏప్రిల్ 26న జరుగుతోంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ దశలో, ఒక కేంద్ర పాలిత ప్రాంతంతో సహా 13 రాష్ట్రాల్లోని 88 స్థానాలకు ఓటింగ్ జరుగుతోంది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం రెండో విడతలో 89 ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, మధ్యప్రదేశ్‌లోని బేతుల్ నుంచి బరిలోకి దిగిన బీఎస్పీ అభ్యర్థి అశోక్ భలవి మరణంతో అక్కడ ఎన్నిక వాయిదా పడింది. దీంతో 88 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.





2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ 89 స్థానాల్లో బీజేపీ 51 సీట్లు, ఎన్డీఏ మిత్రపక్షాలు ఎనిమిది సీట్లు, కాంగ్రెస్ 21 ఎంపీలు గెలుచుకుంది. రెండో దశ పోలింగ్‌లో దాదాపు 16 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 20 నుంచి 29 ఏళ్లలోపు 3.23 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 42,226 మంది ఉన్నారు. ఈ విధంగా, ప్రజాస్వామ్యం గొప్ప పండుగ రెండవ దశలో, ఈ ఓటర్లు 1202 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయిస్తారు. వీరిలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. కేరళలోని వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ, తిరువనంతపురం నుండి కాంగ్రెస్ సీనియర్ లీడర్ శశిథరూర్, కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, లోక్‌సభ స్పీకర్ కోటా నుంచి ఓం బిర్లా ఇవాళ జరిగే పోలింగ్‌లో పోటీ పడుతున్నారు.దక్షణాది రాష్ట్రమైన కేరళలో మొత్తం 20 పార్లమెంట్ నియోజకవర్గాలకు సింగిల్ ఫేజ్‌లో ఎన్నికలు జరగుతున్నాయి. కర్ణాటకలో 28 సీట్లలో 14 సీట్లకు సెకండ్ విడతలో పోలింగ్ నిర్వహిస్తుండగా, రాజస్థాన్‌లో 25 సీట్లకు గాను 13 చోట్ల, యూపీలో 80 సీట్లలో, మధ్యప్రదేశ్‌లో ఆరు, అస్సాంలో ఐదు, ఛత్తీస్‌గడ్‌లో మూడు, బీహార్‌లో ఐదు, మహారాష్ట్రలో 8, పశ్చిమ బెంగాల్‌లో మూడు, త్రిపురలో రెండు, జమ్మూకశ్మీర్‌లో ఒక సీటుకు సెకండ్ ఫేజ్ ఎన్నికల్లో పోలింగ్ జరుగుతోంది.రెండో దశ పోలింగ్ 34.8 లక్షల మంది ఓటర్లు తొలిసారిగా ఓటు వేయనున్నారు. 20 నుంచి 29 ఏళ్లలోపు 3.23 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. 1202 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో పురుషులు 1098, స్త్రీలు 102 , ట్రాన్సజెండర్‌కు చెందిన ఇద్దరు పోటీ పడుతున్నారు. కాగా, 85 ఏళ్లు పైబడిన ఓటర్లు 14.78 లక్షల మంది ఉన్నారు. 42226 మంది ఓటర్లు 100 ఏళ్లు పైబడిన వారు. 14.7 లక్షల మంది ఓటర్లు వికలాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓటింగ్ ఏర్పాట్లలో భాగంగా 3 హెలికాప్టర్లు, 4 ప్రత్యేక రైళ్లు, 80 వేల వాహనాలను వినియోగించారు.

ఇప్పుడు అనుభవజ్ఞుల ప్రతిష్ట ప్రమాదంలో ఉన్న సీట్ల విషయానికి వస్తే, అత్యంత ప్రజాదరణ పొందిన సీటు వయనాడ్. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రెండోసారి ఇక్కడ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈసారి సీపీఐ నుంచి అన్నీ రాజా, బీజేపీ నుంచి కే. సురేంద్రన్‌ను రంగంలోకి దింపారు. కాంగ్రెస్ అయినా, బీజేపీ అయినా.. రెండు పార్టీలు ఈ సీటుపై తమ పూర్తి బలాన్ని చాటుకున్నాయి. దీంతో పాటు పార్టీ కూడా అన్నీ రాజాకు మద్దతుగా తన పూర్తి బలాన్ని చాటుకుంది. ఈ సీటుపై పోటీ చాలా ఆసక్తికరంగా ఉంది.కేరళలోని మరొక సీటు తిరువనంతపురం. ఈ స్థానంలో బీజేపీ నుంచి రాజీవ్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నుంచి శశిథరూర్, సీపీఐ నుంచి పన్నియన్ రవీంద్రన్ బరిలో ఉన్నారు. దీనితో



పాటు మీరట్, మధుర యూపీలోని ప్రముఖ స్థానాలలో ఉన్నాయి. మీరట్ నుంచి బీజేపీ రామాయణం సీరియల్ 'రామ్' అరుణ్ గోవిల్‌ను రంగంలోకి దించింది. ఆయనకు పోటీగా ఎస్పీకి చెందిన సునీతా వర్మ, బీఎస్పీకి చెందిన దేవవ్రత్ త్యాగి ఉన్నారు. కాగా, మధుర స్థానానికి నటుడు ధర్మేంద్ర భార్య, సిట్టింగ్ ఎంపీ హేమమాలిని పోటీలో ఉన్నారు. అదే స్థానంలో కాంగ్రెస్‌కు చెందిన ముఖేష్ ధంగర్, బీఎస్పీకి చెందిన సురేష్ సింగ్ పోటీ పడుతున్నారు. బీహార్ గురించి చెప్పాలంటే అందరి చూపు పూర్నియా సీటుపైనే ఉంది. దేశంలోని హాట్ సీట్లలో ఈ సీటు ఒకటి. దీనికి కారణం స్వతంత్ర అభ్యర్థిగా పప్పు యాదవ్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ నుంచి బీమా భారతిని ఆర్జేడీ రంగంలోకి దించింది. అయితే, ఎన్నికల్లో పోటీ చేసేందుకు యాదవ్ గతంలో లాలూ యాదవ్‌ను కలిశారు. ఆ తర్వాత ఆమె తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. మరోవైపు కూటమిగా ఏర్పడి ఆర్జేడీ అభ్యర్థిని ప్రకటించింది. దీంతో కోపోద్రిక్తుడైన పప్పు యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో ఈ సీటుపై ఆర్జేడీ, జైదు, పప్పు యాదవ్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.ఈ దశలో రాజస్థాన్‌లో కూడా అందరి చూపు రెండు స్థానాలపైనే ఉంది. ఇందులో కోటా, ఝులావర్ ఉన్నాయి. కోటా నుంచి ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్‌కు చెందిన ప్రహ్లాద్ గుంజాల్ ఉన్నారు. కాగా, వసుంధర రాజే కుమారుడు దుష్యంత్ సింగ్ ఝులావర్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. ఆయన ముందు

మిగతా 2లో

## నేను రాజీనామా లేఖతో గన్‌పార్క్‌కు వచ్చా రేవంత్ రావాలి: హరీశ్ రావు



**హైదరాబాద్:** తాను రాజీనామా లేఖతో గన్‌పార్క్‌కు వచ్చానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాజీనామా లేఖతో రావాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన గన్‌పార్క్ వద్దకు చేరుకొని మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ అమలుపై రేవంత్ రెడ్డి దేవుళ్లపై దొంగ ఒట్లు వేస్తున్నారని చురకలంటించారు. రేవంత్ ఒట్లు నిజమైతే గన్‌పార్క్‌కు రావాలని చాలెంజ్

మిగతా 2లో

## హరీష్ నీ సవాల్ స్వీకరిస్తున్నా- రేవంత్ రెడ్డి

- పిచ్చి కాగితంపై కాదు..స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా లేఖ సిద్ధం చేసుకో..
- ఆగస్ట్ 15వ తేది లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఉండి గన్ పార్క్ కి రాలేకపోయా
- వివరణ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండి గన్ పార్క్ కి రాలేకపోయానని, అయినా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌తో సమవేశమైన ఆయన మీడియాతో మాట్లాడుతూహరీష్ రావు సవాల్‌ను

మిగతా 2లో

# హరీష్ నీ సవాల్ స్వీకరిస్తున్నా- రేవంత్ రెడ్డి

స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. పంద్రాగస్టులోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. హరీష్ రావు తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మెట్ లో సిద్ధంగా ఉంచుకోవాలని రివర్స్ ఛాలెంజ్ చేశారు.రైతుల సమస్యలు తీర్చేందుకు తాము ఉన్నామని.. తీర్చలేని పరిస్థితిలో అధికారం ఎందుకు అని అన్నారు. తప్పకుండా రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికల వేళ బీఆర్ఎస్, బీజేపీలు చేసే ఇటువంటి కుట్రలను కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ తిప్పికొట్టాలని సూచించారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్ర జరుగుతోందని మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.బీజేపీ అంటే.. భారతీయ బ్రిటీష్ విధానం అని అభివర్ణించారు రేవంత్ రెడ్డి. మోడీ, అమిత్ షా బ్రిటీష్ విధానంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలనేదే వారి విధానమని తెలిపారు. బీజేపీకి ఈ భావజాలం ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిందని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసమే బీజేపీ ఇదంతా చేస్తోందని మండిపడ్డారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి.. అంతేగాని రోజూ రోడ్డుమీద దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగటం వారికే చెల్లుతుందని విమర్శించారు.పండుగలు వస్తే చాలు బీజేపీ సమస్యలు సృష్టించ డానికి రెడీగా ఉంటుందని అన్నారు. టెస్టులు, వన్డే మ్యాచ్‌లు ఆడే రోజులు ఇవి కాదని.. ఇప్పుడంతా టీ20 ట్రెండ్ నడుస్తోందని అన్నారు. సెమీ ఫైనల్‌లో కేసీఆర్‌ను ఓడించాం.. ఇక ఫైనల్లో మోదీని ఓడించబోతున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికలలో 12 నుంచి 14 లోక్ సభ స్థానాలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు, సీఎం రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం తన రాజీనామా లేఖతో గన్ పార్క్ వద్దకు చేరుకున్న హరీశ్ రావు..

రిజైన్ లెటర్ తో రమ్మంటూ సీఎంకు సవాల్ విసిరిన సంగతి తెలిసిందే. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం స్పందించారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ మీడియా వారియర్లతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఛాలెంజ్ ను ప్రస్తావిస్తూ.. ఓ సీస పద్యాన్ని రాసుకుని పట్టుకొచ్చిన కాగితాన్ని రాజీనామా లెటర్ అంటూ హరీశ్ రావు డ్రామాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజీనామా లేఖకు ప్రత్యేకంగా ఫార్మాట్ ఉంటుందని, అందులో ఒక్క అక్షరం అటూఇటైనా కూడా స్పీకర్ ఆమోదించరని చెప్పారు. అప్పుడు అది చిత్తు కాగితంతో సమానమని వివరించారు.ఆరు నూరైనా సరే ఆగస్టు 15 లోపు రైతుల రుణాలు రూ.2 లక్షల లోపున్న వాటిని ఒక్కసారే మాఫీ చేసి తీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయలేకపోతే తమకు అధికారమెందుకని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని చెబుతూ.. స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా లేఖను సిద్ధం చేసి పెట్టుకోవాలని హరీశ్ రావుకు సీఎం సూచించారు. సెమీ ఫైనల్ గా భావించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై విజయం సాధించామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అదేవిధంగా ఫైనల్ గా భావిస్తున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాల్లో 14 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటుందని రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేను రాజీనామా లేఖతో గన్‌పార్క్‌కు వచ్చా రేవంత్ రావాలి: హరీశ్ రావు

చేశారు. స్పీకర్ పార్మాట్‌లోనే రాజీనామా లేఖ తీసుకొచ్చానని, రేవంత్ రెడ్డి తన సిబ్బందితోనైనా రాజీనామా లేఖను పంపించాలని డిమాండ్ చేశారు. మాకు రాజకీయాల కంటే పేదల ప్రయోజనమే ముఖ్యమన్నారు. గన్ పార్క్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో పోలీసులు భారీగా మోహరించారు.ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేస్తే బిఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా? అని సిఎం రేవంత్ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఆగష్టు 15 లోపు రైతు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే తాను రాజీనామా చేయడానికి అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని, సిఎం రేవంత్ రెడ్డి కూడా రావాలని మాజీ మంత్రి, ఎంఎల్ఎ హరీష్ రావు ప్రతి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.ఈ ఛాలెంజ్ కు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇస్తూ.. రాజీనామా పత్రం జేబులో పెట్టుకుని తిరగాలంటూ హరీశ్ రావుకు సూచించారు.ఈ విషయంపై గన్ పార్కు వద్ద తేల్చుకుందాం, రాజీనామా లేఖతో రావాలని హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం తన రాజీనామా పత్రంతో హరీశ్ రావు గన్ పార్క్ కు చేరుకున్నారు. ఆయన వెంట తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఉన్నారు. మాజీ మంత్రికి మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దకు చేరుకున్నారు. దీంతో గన్ పార్క్ వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు.ఈసందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపానికి హరీశ్ రావు పూలతో నివాళులర్పించారు. అనంతరం తన రాజీనామా లేఖను స్థూపం ముందుంచారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో 144 సెక్షన్ అమలులో ఉందని, నిబంధనల ప్రకారమే తాము ఐదుగురమే ఇక్కడ ఉన్నామని హరీశ్ రావు చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి హరీశ్ రావు సవాల్ ను స్వీకరించి రాజీనామా పత్రంతో గన్ పార్క్ వద్దకు వచ్చానని హరీశ్ రావు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇందుకోసం రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా వాడుకుంటూ, దేవుళ్లపై ప్రమాణం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ, ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖతో గన్ పార్కుకు రావాలని ఛాలెంజ్ చేశారు. ఇద్దరి రాజీనామాలను ఇక్కడికి వచ్చిన మేధావులకు అందజేసి వెళదామన్నారు. ఆగస్టు 15 నాటికి హామీలు అమలు చేయకుంటే మీ రాజీనామాను గవర్నర్ కు, చెప్పినట్లే అమలు చేస్తే నా రాజీనామా లేఖను స్పీకర్ కు పంపిద్దామని హరీశ్ రావు చెప్పారు.

# జమ్మూ సహా పలు రాష్ట్రాల్లో రెండో దశ పోలింగ్..

కాంగ్రెస్ ఊర్మిళా జైన్ భాయను బరిలోకి దింపింది.కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కనకపుర పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ కాంగ్రెస్ టికెట్‌పై బెంగళూరు రూరల్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.మరాఠా రిజర్వేషన్ ఉద్యమ నాయకుడు మనోజ్ జరంగే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జాల్నా జిల్లా అంబాద్ తాలూకాలోని పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేశారు. గత కొన్ని రోజులుగా జరంగే అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు. కానీ అంబులెన్స్‌లో వచ్చి తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఓటు వేయాల్సిన బాధ్యత సమాజం భుజాలపై ఉంది, మరాఠా రిజర్వేషన్‌కు అనుకూలంగా ఉన్నవారికి మద్దతు ఇవ్వాలి." అంటూ పిలుపునిచ్చారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చీఫ్ ఎస్ సోమనాథ్ కేరళలోని తిరువనంతపురంలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇతర ఓటర్లతో పాటు క్యూలో నిల్చుని తన ఓటు వేశారు. ప్రతి ఒక్కరు బయటకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

ప్రాజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు సోమనాథ్.కర్ణాటకలో లోక్‌సభ పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డీ దేవెగౌడ హాసన్‌లోని పోలింగ్ బూతులో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓటు వేసిన వారికి ఉచిత టిఫిన్ ఆఫర్ ప్రకటించారు బెంగళూరులోని ఒక హోటల్ నిర్వాహకులు. దీంతో నృపతుంగ రోడ్డులోని నిసర్గ గ్రాండ్ హోటల్ ముందు పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీరారు. ఓటు వేసినట్లు తమ వేలిపై ఇంక్ గుర్తును చూపించిన వారికి వెన్న దోసె, నెయ్యి లడ్డు, జ్యూస్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించింది ఈ హోటల్ యాజమాన్యం.అమరావతిలో తన భర్త రవి రాణాతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న సినీ నటి, అమరావతి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నవనీత్ కౌర్ రాణా. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'మహిళల బంగారాన్ని దోచుకోవడానికి కాంగ్రెస్‌ను ఎప్పటికీ అనుమతించరు' అని నవనీత్ రాణా అన్నారు.అభ్యర్థి భూపేష్ బఘేల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఓటర్లతో కూడా సంభాషించారు. ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో రాజ్‌నందగావ్, మహాసముంద్, కాంకేర్ లోక్‌సభ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ జరుగుతోంది.బిజెపి నాయకుడు అశోక్ చవాన్ మహారాష్ట్రలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం అశోక్ చవాన్ మాట్లాడుతూ, "ప్రజలకు పెద్ద సంఖ్యలో వెళ్లి ఓటు వేయాలని నా విజ్ఞప్తి. ప్రజాస్వామ్య ప్రక్రియకు సహకరించండి. బలమైన ప్రభుత్వాన్ని తీసుకురావడంలో మీ ఓటు ముఖ్యం.. అన్ని అపార్థాలు తొలగిపోతాయి. అలాగే మరాఠాలకు 10% రిజర్వేషన్లు లభించాయనడంలో సందేహం లేదు." అని అన్నారు.లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. చామరాజనగర్‌లోని పోలింగ్ బూత్‌కు వచ్చిన ఆయన ఓటు వేశారు.జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ సమీపంలో ఉన్న అఖ్నూర్‌లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. భారీగా తరలి వస్తున్న ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. ఈ సందర్భంగా ఎలాంతి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ సంఖ్యలో భద్రతా బలగాలను మోహరించారు.కేరళలోని అలప్పుజా లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ పోలింగ్ తర్వాత, ప్రధానమంత్రి భయాందోళనలకు గురవుతున్నారన్నారు.లోక్‌సభ ఎన్నికలకు ఓటు వేయడానికి ముందు బెంగళూరు సౌత్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి తేజస్వి సూర్య తన నివాసంలో ప్రత్యేక పూజలు చేశారు. బెంగళూరు సౌత్ నియోజక వర్గంలో తేజస్వి సూర్యపై సౌమ్యారెడ్డిని కాంగ్రెస్ పోటీకి దింపింది.కర్ణాటకలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రి, బీజేపీ నాయకురాలు శోభా కరంద్లాజే బెంగళూరులోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు.లోక్‌సభ రెండో దశ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బెంగళూరులో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్రంలో మరోసారి మోదీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కర్ణాటకలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. భారీగా తరలివచ్చిన ఓటర్లు పోలింగ్ బూత్‌ల వెలుపల వరుసలో ఉన్నారు. క్రికెట్ లెజెండ్ రాహుల్ ద్రవిడ్ ఓటర్లకు ఒక సందేశాన్ని అందించారు. బెంగుళూరులో తన ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. "అందరూ బయటకు వచ్చి ఓటు వేయండి. ఇది ప్రజాస్వామ్యంలో మనకు లభించే అవకాశం" అని చెప్పారు.ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ లోక్‌సభలోని ఖేక్రాలోని జైన్ ఇంటర్ కాలేజీ, బూత్ నంబర్ 222లో ఈవీఎం మెషిన్ మొరాయించింది. మొదటి గంట పాటు ఇక్కడ ఈవీఎం మెషిన్ పనిచేయడం లేదని సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. దీంతో ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. నిష్పక్షపాతంగా ఓటింగ్ జరిగేలా ఎన్నికల సంఘం ఈ విషయాన్ని గుర్తించాలని ఎస్పీ డిమాండ్ చేసింది.ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలోని హసన్‌పూర్ అసెంబ్లీకి చెందిన జుండి మాఫీ గ్రామంలోని కాంపోజిట్ స్కూల్ బూత్‌లో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. అదే సమయంలో, బాగ్‌పత్‌లోని ఛప్రౌలీ అసెంబ్లీ ఖప్రానా గ్రామంలోని బూత్ నంబర్ 262 వద్ద ఈవీఎం యంత్రం మొరాయించింది. దీంతో అరగంట పాటు ఓటింగ్‌కు అంతరాయం ఏర్పడింది.మధ్యప్రదేశ్‌లోని సాత్నా లోక్‌సభ ఎన్నికల్లో తర్వాత ఓటింగ్ జరుగుతోంది. నాగౌడ్‌లోని 99వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం యంత్రం చెడిపోయింది. చిత్రకూట్ పోలింగ్ బూత్ నంబర్ 73లోని ఈవీఎం పగిలిపోవడంతో దాన్ని మార్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న లోక్‌సభ రెండో దశ పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరుతున్నారు. ఈక్రమంలోనే రాజస్థాన్‌లో ఓటింగ్‌పై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. చాలా చోట్ల పొడవైన లైన్లు కనిపిస్తున్నాయి.

# హరీష్‌కు దమ్ముంటే మెదక్‌లో డిపాజిట్ తెచ్చుకోవాలి: కోమటి రెడ్డి

హైదరాబాద్: ఎంఎల్ఎ హరీష్ రావు బిఆర్ఎస్‌లో ఉద్యోగి మాత్రమేనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీతో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామా చేస్తానని హరీష్ విసిరిన సవాల్ కు కోమటి రెడ్డి రీకౌంటర్ ఇచ్చారు. రాజీనామా లేఖతో మరోసారి హరీష్ రావు రాజకీయ డ్రామాలకు తెరలేపాడని మండిపడ్డారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని, ఇప్పుడు కూడా ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకంటించారని, చేసి తీరుతామన్నారు. హరీష్ రావు మాటలు జనాలు నమ్మడం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హరీష్ మాట చెల్లలేదని, ఇప్పుడు చెల్లుతుందా? అని చురకలంటించారు. హరీష్‌కు దమ్ముంటే మెదక్‌లో డిపాజిట్ తెచ్చుకోవాలని సవాల్ విసిరారు. హరీష్ రావు ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేయమంటే భయపడుతున్నారని, కాంగ్రెస్‌ను విమర్శించడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలని కోమటిరెడ్డి సూచించారు.అధికారం పోగానే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వస్తే సీఎం అయ్యేది దళితుడేనని కేసీఆర్ చెప్పారని, దళితుడిని సీఎం చెయ్యకుంటే మెడపై తల ఉండదని గొప్పలు చెప్పారని గుర్తుచేశారు. తొలిసారి పరిపాలన అనుభవం ఉండాలనే తాను సీఎం అయ్యానన్న కేసీఆర్, రెండోసారి కూడా దళితుడిని సీఎం చెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కొద్దిసేపటి క్రితం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. దళితులకు మూడెకరాల పేరుతో కేసీఆర్ మోసం చేశారని, ఉపాధిహామీ కూలీలకు వంద రోజుల పని కూడా కల్పించలేదని మండిపడ్డారు. గతంలో తాను మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్నానని, ఇప్పుడు ఎమ్మెల్యే పదవిని వదులుకునేందుకు హరీశ్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులపై ప్రేమ ఉన్నట్టు హరీశ్ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. రాజీనామా పత్రం ఒకటిన్నర లైన్ మాత్రమే ఉండాలని, కానీ హరీశ్‌రావు ఒకటిన్నర పేజీ రాసుకొచ్చారని విమర్శించారు. ఇప్పటివరకు 40 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని, మార్చి 1న ఉచిత విద్యుత్ బిల్లు వచ్చిందో, లేదో తెలుసుకోవాలని కోమటిరెడ్డి సూచించారు.

# రాయ్ బరేలీ నుంచి ప్రియాంక ఎన్నికల అరంగేట్రం!

గెలుపొందారు. ఈసారి అనారోగ్యం కారణంగా ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలవలేనంటూ సోనియా గాంధీ రాజ్యసభకు వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో రాయ్ బరేలీ నుంచి ఎవరు పోటీ చేస్తారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. తాజాగా ఈ సస్పెన్స్ వీడిందని, రాయ్ బరేలీ నుంచి సోనియా గాంధీ తన కూతురు ప్రియాంక గాంధీని నిలబెడుతున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రియాంక గాంధీ ఎన్నికల అరంగేట్రంపై చాలా కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ పగ్గాలు చేపడతారని కూడా ప్రచారం జరిగింది. అయితే, తాజాగా రాయ్ బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేయడం దాదాపుగా కన్ఫార్మ్ అయిందని పార్టీ నేతలు చెబుతున్నారు.ఉత్తరప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీకి నిన్నమొన్నటి వరకు గట్టి పట్టున్న మరో నియోజకవర్గం అమేథీ.. పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇక్కడి నుంచి వరుసగా లోక్ సభకు ఎంపికవుతూ వస్తున్నారు. అయితే, ఆయన జైత్రయాత్రకు బీజేపీ కిందటి ఎన్నికల్లో చెక్ పెట్టింది. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని అమేథీ బరిలో నిలబెట్టి రాహుల్ గాంధీని ఓడించింది. గత సార్వత్రిక ఎన్నికల్లో అమేథీతో పాటు కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేసిన రాహుల్ గాంధీ.. అమేథీలో ఓడినా, వయనాడ్ నుంచి గెలిచి లోక్ సభలో అడుగుపెట్టారు. తాజాగా ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎవరిని బరిలోకి దింపుతుందనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కిందటి ఎన్నికల లాగే ఈసారి కూడా రాహుల్ గాంధీ రెండుచోట్లా పోటీ చేస్తారని ఓవైపు ప్రచారం జరుగుతుండగా.. అమేథీ నుంచి పోటీ చేయాలని రాహుల్ గాంధీ బావ, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా భావిస్తున్నారు. దీంతో ఈ సీటు కేటాయింపుపై కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.శుక్రవారం జరుగుతున్న రెండో దశ పోలింగ్ తర్వాత అమేథీ అభ్యర్థిపై స్పష్టత వస్తుందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. తాజాగా, రాహుల్ గాంధీ మరోమారు ఇక్కడి నుంచి పోటీ చేస్తారని కన్ఫార్మ్ అయిందని సమాచారం. రాయ్ బరేలీ తోపాటు అమేథీ నియోజకవర్గంలో కూడా శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సీట్లలో ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు పోటీ చేయడం దాదాపు కన్ఫార్మ్ అయిందని, వచ్చే నెల 1వ తేదీ నుంచి 3వ తేదీలోగా రాహుల్, ప్రియాంక గాంధీలు తమ నామినేషన్లు దాఖలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు రాహుల్, ప్రియాంకలు అయోధ్య రామ మందిరం వెళ్లి బాలక్ రామ్‌ను దర్శించుకుంటారని పేర్కొన్నాయి. అమేథీలోని రాహుల్ గాంధీ నివాసంలో మరమ్మతులు చేస్తున్నారని ఆ పార్టీ నేతలు వెల్లడించారు.


## మధ్యతరగతిపై 'వారసత్వ పన్ను' వేయాలనుకుంటున్న కాంగ్రెస్: నిర్మలా సీతారామన్



**బెంగళూరు:** మధ్యతరగతిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే 'వారసత్వ పన్ను'ను తేవాలని కాంగ్రెస్ తీవ్రంగా కోరుకుంటోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఆరోపించారు. ఆమె బెంగళూరులోని బీఈస్ కాలేజ్ లో ఓటేశాక ఈ విషయం చెప్పారు. అయితే వారసత్వ పన్ను తేవాలనుకుంటున్న ఆరోపణ విషయాన్ని కాంగ్రెస్ పదేపదే ఖండించింది. తామెక్కడా ఆ విషయాన్ని తమ మేనిఫెస్టోలో పేర్కొనలేదని కూడా వాదించింది. కానీ నిర్మలా సీతారామన్ వారసత్వ పన్ను వంటిదేదో కాంగ్రెస్ పార్టీ తేవాలనుకుంటోందని, దాని వల్ల గత దశాబ్ద కాలంగా భారత్ సాధించిన ప్రగతి నీరుగారిపోతుందని పేర్కొన్నారు. " 1968కి ముందు తప్పనిసరి డిపాజిట్ స్కీమ్ అనేది ఉండేదని నాకు గుర్తు. దాని ప్రకారం ప్రజలు 18 శాతం, 20 శాతం పొదుపు డిపాజిట్ చేయాల్సి ఉంటుండేది. అందులో కొంత తీసేసుకున్నారు. అప్పట్లో దానికి సంబంధించిన న్యాయం కూడా జరుగలేదు. అలాంటి సంపదను పెంచే వారిని శిక్షించడం అంటే భారత్ ఇంత వరకు సాధించిన ప్రగతిని జీరోకు తీసుకెళ్లడమే. మళ్లీ మనం ఆ కాలానికే వెళ్లనున్నాము. అప్పట్లో కాంగ్రెస్ 90 శాతం పన్ను విధించేది. నాటా పన్ను విధానం గురించి నేటి తరానికి ఏమీ తెలియదు. కాంగ్రెస్ భారత్ ను పాలించిన కాలంలో మన ఆదాయంపై 90 శాతం పన్ను పడింది. అదో సోషలిస్ట మోడల్. కాంగ్రెస్ పార్టీకి ఆ విధానమే బాగుండేది%"%కాంగ్రెస్ తేవాలనుకుంటున్న వారసత్వ పన్ను మధ్య తరగతి ప్రజలను నేరుగా ప్రభావితం చేయగలదు. మధ్య తరగతి ప్రజలు చెమటోడ్చి, నానా కష్టాలు పడి తమకంటూ కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటారు. ఇల్లు కొనుకుంటారు. కొంత ఫిక్స్ డ్ డిపాజిట్ పెట్టుకుంటారు. కానీ ఇదంతా ప్రాపర్టీ ట్యాక్స్ పేరిట బట్టబయలు కాగలదు" అని ఆమె వివరించారు. దేశంలో ప్రజలు ప్రధాని మోడీయే కొనసాగాలని కోరుకుంటున్నారని కూడా ఆమె తెలిపారు. సుస్థిర ప్రభుత్వం కోసం ప్రజలు పెద్ద ఎత్తున ముందుకొచ్చి ఓటేయాలని నేను కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు.ఒడియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా సంపద పున:పంపిణీ గురించి మాట్లాడుతున్నారు. అమెరికాలో ఆయనే ఈ 'వారసత్వ పన్ను' భావనను పేర్కొన్నారు. ఆయన దీనిపై చర్చ జరగాలని కూడా కోరుకున్నారు. కానీ ఇక్కడ కాంగ్రెస్ మరోలా వాదిస్తోందని సీతారామన్ వివరించారు.

## మౌంట్ ఫ్యూజీ సందర్శకులకు జపాన్ ఝులక్!

**- వ్యూ పాయింట్ నుంచి పర్వతం కనిపించకుండా భారీ నల్ల తెర ఏర్పాటు చేయనున్న అధికారులు - ఎక్కడంటే అక్కడ చెత్త పడేస్తుండటం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకే.. - జపాన్‌కు పోటెత్తుతున్న విదేశీ పర్యాటకులు.. గత నెల 30 లక్షల మంది సందర్శన**



**టోక్యో:** ప్రముఖ టూరిస్ట్ స్పాట్ మౌంట్ ఫ్యూజీ అగ్నిపర్వతాన్ని సందర్శించే విదేశీ టూరిస్టులు నిబంధనలను అతిక్రమిస్తుండటంతో జపాన్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్వత ప్రాంతంలో ఎక్కడంటే అక్కడ చెత్త పడేస్తుండటం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తుండటంతో పర్యాటకులను కట్టడి చేయాలని నిర్ణయించింది. ఇకపై ఆ పర్వతం కనిపించకుండా 8 అడుగుల ఎత్తు, 65 అడుగుల పొడవుతో భారీ మెష్ నెట్ ను నల్ల తెరలాగా అడ్డుగా ఏర్పాటు చేయనుంది. వచ్చే వారమే దీని ఏర్పాటు మొదలవుతుందని ఓ అధికారి తెలిపారు.నిబంధనలను కొందరు పర్యాటకులు గౌరవించకపోవడం వల్లే తాము ఈ పని చేయాల్సి వస్తోందని ఆయన ఏఎఫ్ పీ వార్తాసంస్థతో మాట్లాడుతూ చెప్పారు. రాజధాని టోక్యోకు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉండే ఫ్యూజీకావాగుచికో నగరంలో ఈ అగ్నిపర్వతం ఉంది. ఈ నగరం నలువైపుల నుంచి చూసినా అగ్నిపర్వతం కనిపిస్తుంది. అయితే అక్కడున్న ఓ డిపార్ట్ మెంటల్ స్టోర్ దగ్గర ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్ బాగా పాప్యులర్ అయింది.సోషల్ మీడియాలో ఇక్కడి ఫొటోలే ఎక్కువగా పోస్ట్ అవుతుండటంతో వ్యూ పాయింట్ వద్దకే ఎక్కువ మంది టూరిస్టులు వస్తున్నారు. కానీ ఎక్కడంటే అక్కడ వాహనాలను నిలుపుతూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తుండటంతో ఈ చర్య చేపట్టనుంది. అయితే పరిస్థితి మెరుగుపడే దాకానే ఈ తెరను ఉంచుతామని అధికారులు చెప్పారు.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## వాహన తనిఖీలో ఎస్సై బి.గోపి కి పట్టుబడ్డ రూ.3.50 లక్షల రూపాయలు

### -మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు




**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్26:** కురవి మండలంలోని నేరడ శివారులో పార్లమెంట్ ఎన్నికల నియమావళి సందర్భంగా రూ.50 వేల కంటే ఎక్కువ తీసుకువెళ్లకూడదు.కానీ నేరడ శివారులో కురవి ఎస్సై బి.గోపి కి సిబ్బందితో తనిఖీ చేస్తుండగా నేరడ శివారు బాల్య తండాకు చెందిన వ్యక్తి దగ్గర ఎటువంటి ఆధారాలు లేకుండా రూ.3.50 లక్షల రూపాయలతో పట్టుబడ్డాడు.పట్టుబడిన నగదును ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి అప్పగించినట్లు కురవి ఎస్సై బి.గోపి తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...రాబోయే పార్లమెంట్ ఎన్నికలు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో మోడల్ ఆఫ్ కోడ్ కండక్ట్ పకడ్బందీగా అమలు జరుగుతుందన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళీని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.ఈ తనిఖీ లో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భద్రాచలంలో ప్రత్యేక పూజలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్26:**కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ భద్రాచలంలో సీతారామ చంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేసముద్రం గ్రామ ప్రజలు సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరారు.వారితోపాటు భూక్య రవి నాయక్ గంగ స్వామివారిని దర్శించుకున్నారు.

## పలు వివాహాలకు శుభకార్యాలకు హాజరైన జాటోత్ హరీష్ నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్26:**కేసముద్రం స్టేషన్ లోని రాపోలు శ్రీనివాస్ మంజుల కుమార్తె రాపోలు రమ్య( వెడ్స్) మహేంద్ర కుమార్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరును ఆశీర్వదించిన కేసముద్రం మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్.ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్,మిట్ల గడుపుల మహేందర్,వెంకన్న,సంతు,రాథోడ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఈ నియమాలు పాటించాలి

### -ఎంపీఓ వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/ పినపాక,ఏప్రిల్26:**ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలని నీటికి కచ్చితంగా క్లోరినేషన్ చేయాలని మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు.శుక్రవారం
మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులు స్వచ్ఛమైన నీటి నిబంధనలు పాటించాకే సరఫరా చేయాలని సూచించారు.గ్రామపంచాయతీలలో చలివేంద్రాలకు సైతం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలన్నారు.ఈ సమావేశంలో సెక్రటరీ జైపాల్ రెడ్డి,మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

### -గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్26:**చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఇనుగుర్తి మండలంలో చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి సారయ్య(70) గత రెండు రోజులుగా కనపడటం లేదు.శుక్రవారం ఇనుగుర్తి లోని బేటి చెరువు లో మృతి చెంది నీటిపై తేలుతూ కనిపించాడు.గమనించిన స్థానికులు సమాచారం అందించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించినట్లు వెల్లడించారు.

# ఉపాధి వేతనం 600 రూపాయలు వెంటనే అమలు చేయాలి

### -పని ప్రదేశంలో తేలు పాములు దర్శనం

### -ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్26:**తిరుమలాయపాలెం బచ్చోడు గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై పోరాటం చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు అన్నారు.పని ప్రదేశంలో శుక్రవారం తేళ్లు,పాములు దర్శనమిచ్చాయని అన్నారు.పని ప్రదేశంలో ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే టెంట్లు,మెడికల్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని ఆయన అన్నారు.ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి ఈ విధంగా మాట్లాడుతూ...ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ఎంఎంఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడం కార్మికులకు సమస్యలను మొదలైన అని అన్నారు.ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి కోరారు.వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.వారానికి ఒకసారి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలి.ప్రమాద సేవతో చనిపోయిన కుటుంబాలకు 20లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి రోజుకు 600రూపాయలు వేతనం ఇవ్వాలని కోరారు.పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు,టెంటు సౌకర్యం,వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలన్నారు.గడ్డ పలుగులు, పారలు,బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీవో అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలన్నారు.ఈఎస్ఐ,పిఆర్సి ని అమలు చేయాలని అన్నారు. రూమ్12వేల రూపాయలు జీవన భృతి అమలు చేయాలని కోరారు.మహిళలకు రూ.2500 రూపాయలు వెంటనే బ్యాంకు ఖాతాలు వేయాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో అంగిరేకుల పిచ్చయ్య,అంగిరేకుల లింగయ్య,చింతల సోమమ్మ,అంగిరేకుల నాగమణి, దీకొండ రమ దేవి,అంగిరేకుల ఉప్పమ్మ,పల్లె వెంకటమ్మ, అచ్చమ్మ,అంగిరేకుల గోపమ్మ,నిమ్మరబోయిన సుక్కమ్మ,ఆనగంటి కలమ్మ,ఆనగంటి బొందమ్మ, యాదగిరి,సుశీల,లోడిగా కలమ్మ,తురక వీరభద్ర, వల్లపు బిక్షం,అంగిరేకుల వెంకన్న,తురక లింగయ్య పాల్గొన్నారు.

# డోర్నకల్ గద్వాల్ రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ బాధిత రైతులు ఆందోళన




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్26:**తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ డోర్నకల్ జంక్షన్ నుండి సుమారు 267 కిలోమీటర్ల మేర గద్వాల్ వరకు రైల్వే లైను నిర్మించేందుకు రైల్వే శాఖ అధికారులు భూ సర్వే నిర్వహించారు.పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మ రూరల్ తిరుమలయపాలెం కూసుమంచి మండలాల నుండి రైల్వే లైను వెళ్తుండగా వేల హెక్టార్ల వ్యవసాయ భూమి కోల్పోవాల్సి వస్తుందని కొక్కిరేణి సమీపంలోని అధికారులు రైల్వే లైన్ కోసం మార్కింగ్ చేసిన ప్రదేశంలో వందలాది మంది బాధ్యత రైతులు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ 20 కిలోమీటర్లు తిరుమలాయపాలెం మండలం 6కిలోమీటర్లు కూసుమంచి 10 కిలోమీటర్లు సుమారు 36 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ లో సుమారు 1500 ఎకరాల్లో వ్యవసాయ భూమి కోల్పోతుందని ఈ రైల్వే లైన్ ను వెంటనే నిలుపుదల చేయాలని ఈ రైల్వే ట్రాక్ వల్ల ఈ ప్రాంత రైతులకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఉపయోగం లేదని కేవలం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి గుత్తేదారుల జేబులు నింపడానికేనని వారి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు ఈ లైన్ ని వ్యతిరేకిస్తూ కేంద్ర రైల్వే శాఖకు నివేదిక ఇవ్వాలని వాడు కోరారు.లేనియెడల న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆశ్రయించి రైల్వే లైను అడ్డుకుంటామని దశలవారీగా రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ ఆలీ,ముత్యం ఉప్పల్ రావు,తోట జగన్,చింతలపూడి శ్రీను,గంట కృష్ణ,ఇంటూరి వెంకటేశ్వర్లు,బెల్లం శ్రీనివాస్,చావా వెంకట్రావు,తోట శ్రీనివాస్,సుడిగాలి వెంకటేశ్వర్లు, మల్లెల పాపారావు,ఉపగండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ గద్వాల్ రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ బాధిత రైతులు ఆందోళన



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్26:**తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ డోర్నకల్ జంక్షన్ నుండి సుమారు 267 కిలోమీటర్ల మేర గద్వాల్ వరకు రైల్వే లైను నిర్మించేందుకు రైల్వే శాఖ అధికారులు భూ సర్వే నిర్వహించారు.పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మ రూరల్ తిరుమలయపాలెం కూసుమంచి మండలాల నుండి రైల్వే లైను వెళ్తుండగా వేల హెక్టార్ల వ్యవసాయ భూమి కోల్పోవాల్సి వస్తుందని కొక్కిరేణి సమీపంలోని అధికారులు రైల్వే లైన్ కోసం మార్కింగ్ చేసిన ప్రదేశంలో వందలాది మంది బాధ్యత రైతులు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ 20 కిలోమీటర్లు తిరుమలాయపాలెం మండలం 6కిలోమీటర్లు కూసుమంచి 10 కిలోమీటర్లు సుమారు 36 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ లో సుమారు 1500 ఎకరాల్లో వ్యవసాయ భూమి కోల్పోతుందని ఈ రైల్వే లైన్ ను వెంటనే నిలుపుదల చేయాలని ఈ రైల్వే ట్రాక్ వల్ల ఈ ప్రాంత రైతులకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఉపయోగం లేదని కేవలం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి గుత్తేదారుల జేబులు నింపడానికేనని వారి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు ఈ లైన్ ని వ్యతిరేకిస్తూ కేంద్ర రైల్వే శాఖకు నివేదిక ఇవ్వాలని వాడు కోరారు.లేనియెడల న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆశ్రయించి రైల్వే లైను అడ్డుకుంటామని దశలవారీగా రైల్వే లైన్ ను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సయ్యద్ సాదిక్ ఆలీ,ముత్యం ఉప్పల్ రావు,తోట జగన్,చింతలపూడి శ్రీను,గంట కృష్ణ,ఇంటూరి వెంకటేశ్వర్లు,బెల్లం శ్రీనివాస్,చావా వెంకట్రావు,తోట శ్రీనివాస్,సుడిగాలి వెంకటేశ్వర్లు, మల్లెల పాపారావు,ఉపగండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగురాలుకు వీల్ చైర్ వితరణ

### -ఫౌండేషన్ ఆధ్వర్యంలో 126 వీల్ చైర్లు అందజేత

### -ఫౌండేషన్ సేవలు మరవలేనివి

### -ఐపీఎస్ నితిన్



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్26:**బయ్యారం మండల కేంద్రానికి చెందిన అట్టిపాముల అమూల్య వయస్సు 15 సంవత్సరాలు పుట్టకతోనే దివ్యాంగురాలు కావడంతో వారి తల్లిదండ్రులు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా వారు సానుకూలంగా స్పందించి శుక్రవారం ఐపీఎస్ నితిన్ చేతుల మీదుగా ఆ దివ్యంగురాలకు వీల్ చైర్ అందజేశారు..ఈ సందర్భంగా ఐపీఎస్ నితిన్ మాట్లాడుతూ..చిన్నప్పటినుండి ఆ బాలిక పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని అమూల్యకు వీల్ చైర్ బహుకరించినందుకు అలాగే ఇప్పటివరకు సమాజంలో ఎంతోమంది దివ్యాంగులకు దివ్యాంగురాలకు 126 వీల్ చైర్లు అందించినందుకు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ వారిని ఐపీఎస్ నితిన్ అభినందించారు.సమాజంలో మీరు చేస్తున్న సేవలు మరవలేనివని ఇలానే కొనసాగించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బయ్యారం గార్ల సీఐ రవికుమార్, ఎస్సై మౌలానా,ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్,కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీరామ్,మేనేజర్ దుగ్గి రమేష్,సభ్యులు శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మురళి నాయక్ సేవా సమితి చేయూత

### -వృద్ధులకు బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ




**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్26:**నిరుపేద కుటుంబానికి అండగా మేమున్నామంటూ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ సేవ సమితి ఆద్వర్యంలో చేయూత అందించింది.శుక్రవారం
నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామంలో ఎమ్మెల్యే మురళి నాయక్ సేవా సమితి ద్వారా నైనాల గ్రామ యూత్ అధ్యక్షులు ఏర్పుల క్రిష్ణ ఎస్సీ కాలనీ యూత్ సంయుక్త గా నిరుపేద కుటుంబీకులకు వృద్ధులకు వారి వంతు సహాయంగా ఎమ్మెల్యే మురళి నాయక్ సేవా సమితి ద్వారాకాంగ్రెస్ నాయకులు దాసరి ప్రకాష్ ఆర్థిక సహాయంతో(నాగారం) రైస్ బ్యాగులను నిత్యవసర వస్తువులను రెండు నెలలకు గాను వారి వృథా దంపతులైన చెడుపాక చంద్రయ్య , రమాక్క దంపతులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నైనాల గ్రామ యూత్ అధ్యక్షులు ఏర్పుల క్రిష్ణ మాట్లాడుతూ...తాము చేసే మంచి కార్యక్రమం తమకంతో అనందదాయకంగా ఉంటుందన్నారు.ఎమ్మెల్యే మురళి నాయక్ చొరవతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, వినయ్, రమేష్, సంతోష్,అనిల్,గణేష్,నవీన్,మధు,ఐలయ్య, సాయికుమార్,మహేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాల మధ్య బిజెపి చిచ్చు పెడుతుంది

### -పదేళ్లుగా తెలంగాణ ప్రజలను పీడించిన బిఆర్ఎస్


### -యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్



**తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్26:** దేశంలో భారతీయ జనతా పార్టీ కులమతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే పద్ధతి అవలంబించుకుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో వారు మాట్లాడుతూ..ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసిన ఘనత బీజేపీ పార్టీదేనని వారు ఎద్దేవా చేశారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ఇచ్చిన హామీని మరిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగంలో ఇప్పటికి 60 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు.నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.నరేంద్ర మోడీ పాలనలో పుస్తెలు అమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి తెచ్చారన్నారు.తెలంగాణలో రాజరిక పాలన చేసిన కేసీఆర్ అధికారం పోయిన తర్వాత బయటకు వచ్చి తిరుగుతున్నాడన్నారు.బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు ఒకటే అన్నారు.పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినటువంటి కడియం కావ్య అక్కను గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిన బాధ్యత ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు.మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కావ్య అక్కను గెలిపించి సోనియా గాంధీ కి రేవంత్ రెడ్డి కి కె ఆర్ నాగరాజు గారికి బహుమతిగా ఇద్దామన్నారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆవుల పవన్,నరేష్,యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్,దేవ, పిట్టల లోకేష్,గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాము,గణేష్, పృధ్వి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్





**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్26:** మహబూబాబాద్ జిల్లా గౌరారం గ్రామపంచాయతీ వినోబా నగర్ గ్రామ నివాసి జవాజి పెద్ద ఐలయ్య-వెంకటమ్మ కుమారుడు శ్రీను-శృతి ల వివాహానికి హాజరై ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ నాయక్.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కుమారి అంగోతు బిందు వీరిద్దరూ కలిసి నూతన వధూవరులకు అక్షింతలేసి ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయ్యారం పిపిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ,బిఆర్ఎస్ మండల నాయకులు దేవి,వెంకన్న వర్రె యాకు పాషా,దేవి అశోక్,జవాజి ప్రవీణ్ కుమార్,దేవి రాము,బోళ్ల నరేందర్,స్థానికులు యాకన్న,నరేష్,గడ్డి కొత్త భద్రమ్మ,జవ్వాజి వెంకన్న,మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డిఎం హెచ్ఓ డాక్టర్ బి.కళావతి బాయ్





**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్26:** బయ్యారం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలోని శ్రీరామ క్లినిక్,అర్జున్ డయాగ్నోస్టిక్ సెంటర్,మధు ల్యాబ్,శ్రీ గట్టు ముఖాంబికా ప్రథమ చికిత్సాలయం తనిఖీ చేయడం జరిగింది.హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది వివరాలను వారి యొక్క అర్హత సర్టిఫికెట్స్ ఆసుపత్రులలో వుంచాలని,బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్,పొల్యూషన్ సర్టిఫికెట్స్ రెన్యూవల్ చేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు.అర్హత లేకుండా నడిపిస్తున్న అర్జున్ దయాగ్నోస్టిక్ సెంటర్,మధు ల్యాబ్ లకు మరియు శ్రీ ముఖాంబికా ప్రథమ చికిత్సాలయం పరధికి మించి చికిత్స చేస్తున్నట్లుగా గుర్తించి నోటిస్ లు జారీచేయడం జరిగింది.ఈ తనిఖీ లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాగర్,సి హెచ్ఓ చందు,ఆరోగ్య విద్యా బోధకులు బి.మహేందర్ రెడ్డి,డిపిఓ ఎన్హెచ్ఎం రుక్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు తోనే మానుకోట పార్లమెంట్ అభివృద్ధి సాధ్యం

### -కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు రావూరి రామచంద్రయ్య



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్26:** బయ్యారం మండలం గంధంపల్లి లో జరిగిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి రామచంద్రయ్య మాట్లాడుతూ...తన మీద విశ్వాసం ఉంచి ఏ-ఉపాధ్యక్షులుగా నియమించినందుకు డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి కు కృతజ్ఞతలు తెలియచేశారు.శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు మే,13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసి తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని అన్నారు.దీనికి ప్రతి కార్యకర్త తన భుజస్కందాలపై వేసుకొని కృషి చేయాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాగ్య నాయక్,పంతుల్ నాయక్,గుర్రం అన్నపూర్ణ, మాతంగి ఉపేందర్,దాట్ల సత్యం,పగిళ్ల రమణ, కొల్లిపాక రవి,బొమ్మకంటి రాంబాబు,కన్నెకంటి వెంకటేశ్వర్లు

## భారీ వర్షాలకు తూర్పు ఆఫ్రికా అతలాకుతలం..

### టాంజానియాలో 155 మంది మృతి!

### భారీ వర్షాల కారణంగా టాంజానియాలో వరదలు, కొండచరియలు విరిగిపడి భారీ ప్రాణనష్టం

### ఎల్‌నినో కారణంగా టాంజానియా, కెన్యా, బురుండీల్లో ఎడతెరిపిలేని వానలు

### 51వేల ఇళ్లు, 2లక్షల మంది ప్రజలపై ప్రభావం

తూర్పు ఆఫ్రికా దేశాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు టాంజానియా, కెన్యా, బురుండీల్లో భారీ వరదలు పోటెత్తాయి. దీంతో ఆయా దేశాల్లో పరిస్థితులు దయనీయంగా మారాయి. ఇక టాంజానియాలో ఎల్‌నినో కారణంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడటంతో కనీసం 155 మంది చనిపోయారని ఆ దేశ ప్రధాని కాసిమ్ మజలివా గురువారం తెలిపారు.దాదాపు 2 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. ఇళ్లు, మౌలిక సదుపాయాలు, పంటలు ధ్వంసమయ్యాయని ప్రధాని పార్లమెంటులో తెలియజేశారు. కాగా, తూర్పు ఆఫ్రికాలో ఎల్‌నినో తరచుగా విరుచుకుపడుతోంది. ఈ ప్రాంతం ఇప్పటికే పలుమార్లు ప్రకృతి ప్రకోపానికి గురైంది. అటు కెన్యాలో ఈ వారం రాజధాని నైరోబీని తాకిన ఆకస్మిక వరదలలో 13 మంది చనిపోయారు. అలాగే బురుండీలో ఒక లక్ష మంది ప్రజలు నెలల తరబడి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా నిరాశ్రయులయ్యారు. "ఎల్‌నినో కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో బలమైన గాలులు, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో గణనీయమైన నష్టాన్ని కలిగించాయి. ఇవి ప్రాణనష్టం, పంటలు, గృహాలు, పౌరుల ఆస్తుల విధ్వంసంతో పాటు రోడ్లు, వంతెనలు, రైల్వేలు వంటి మౌలిక సదుపాయాలను కూడా దెబ్బ తీశాయి. ఫలితంగా 51వేల కంటే ఎక్కువ ఇళ్లు, 2లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. 155 మంది మృతిచెందారు. అలాగే సుమారు 236 మంది గాయపడ్డారు" అని టాంజానియా రాజధాని డోడోమాలోని పార్లమెంట్‌లో ప్రధాని కాసిమ్ మజలివా చెప్పారు.గతేడాది చివర్లో కెన్యా, సోమాలియా, ఇథియోపియాలో కుండపోత వర్షాలు మరియు వరదల కారణంగా 300 మందికి పైగా చనిపోయిన విషయం తెలిసిందే. ఇక అక్టోబర్ 1997 నుండి జనవరి 1998 వరకు భారీ వరదలు ఈ ప్రాంతంలోని ఐదు దేశాలలో 6వేల కంటే ఎక్కువ మందిని పొట్టన బెట్టుకున్నాయి.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాహాశీల్దార్



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్26:** పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని పినపాక తాహాశీల్దార్ సూర్య నారాయణ సూచించారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోని ఈ బయ్యారం,పోతురెడ్డిపల్లి,జానంపేట పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.అక్కడ సౌకర్యాలను పరిశీలించి అనంతరం మాట్లాడారు..పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు,విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలన్నారు.దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అనేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,తాహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్‌ల పంపిణీ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్26:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలో మేడిద పల్లి పిండిప్రోలు ఎర్రగడ్డ కొక్కిరేణి తిమ్మక్కపేట జల్లేపల్లి ఆయా గ్రామాల్లో బి ఎల్వో లు ఇంటింటికి తిరిగి వాటర్ స్లిప్‌ల పంపిణీ చేయడం జరిగింది.పార్లమెంట్ ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా వారి పోలింగ్ కేంద్రం,బూత్‌ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్‌లను ఎన్నికల అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు.మే 13న ఖమ్మం పార్లమెంటు స్థానానికి ఎన్నికలు జరగనుండగా ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వజ్రాయుధమని ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ ఓటర్ స్లిప్ ల ను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి ఉదయ్ శ్రీ, పంచాయతీ కార్యదర్శులు సాలే ఉపేందర్,బాలాజీ, సుస్మిత,అంగన్ వాడి టీచర్లు,సల్వాది పద్మ,పప్పుల కవిత,సాలె నిర్మల,విజయరాణి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్26:** పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రామన్నగూడెం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం గ్యారెంటీ అన్నారు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం పోట్లాడే రాహుల్ గాంధీ బడా వ్యాపారులకు ప్రజాధనాన్ని దోచిపెట్టె నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు. లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేస్తున్న మోడీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు,యువకులు, విద్యార్థులు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు ఓటు వేసి రాహుల్ గాంధీకి తోడుగా పార్లమెంటుకు పంపాలి అని అన్నారు.

## కొత్తపేట గ్రామపంచాయతీ లో అంగవైభవంగా బొడ్రాయి ప్రతిష్ట

### ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్26:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లోని కొత్తపేట గ్రామపంచాయతీలో గత రెండు రోజులకు నుండి జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ట అలాగే ముత్యలమ్మ తల్లీ ప్రతిష్ట ఇట్టి కార్యక్రమానికి ఈరోజు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.అలాగే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ ఈ హెూమ ప్రతిష్ట కార్యక్రమంలోని పసుపు కుంకుమ అక్షంతలు వేసి దర్శనం చేసుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలోని రావూరి రామచంద్రయ్య,భూక్య ప్రవీణ్ నాయక్,రవి,రాంబాబు,రామ్మూర్తి చల్ల,సురేష్, ఉపేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ఓటర్లకు బంపరాఫర్.. ఓటు వేస్తే ఫ్రీగా బీర్, బిర్యానీ, బటర్ దోశ, గీ రైస్, ఫ్రీ రైడ్ ఇంకా మరెన్నో..



హైదరాబాద్: ఓ పబ్ మరొక అడుగు ముందుకు వేసి ఎన్నికల సందర్భంగా రెండు రోజుల పాటు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఏప్రిల్ 27, 28వ తేదీల్లో ఓటర్లకు ఒక జగ్గు బీర్ ఉచితంగా ఇవ్వనున్నట్టుగా ప్రకటించింది. దీంతోపాటు కొన్ని ఆఫర్లు ఇచ్చింది. ఇక రవాణా విషయంలో ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ర్యాపిడో ఆఫర్లు ఇచ్చింది. ఓటు వేయడానికి వెళ్లాలనుకున్న వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా క్యాబ్ సేవలు ప్రకటించింది. ఇప్పటి వరకు మీరు ఓటర్లను ఆకట్టుకునేందుకు వివిధ రకాల ప్రచారాలను చూసి ఉంటారు. విని ఉంటారు. కానీ, ఒక పార్లమెంటరీ నియోజకవర్గంలో దీని కోసం ప్రత్యేకంగా ఒక పద్ధతిని అనుసరించారు. ఇక్కడ ఓటు వేసే వారికి ఉచితంగా పోహా-జలేబీ నూడుల్స్, మంచూరియన్ శీతల పానీయాలు, ఐస్ క్రీం అందిస్తారు. ఎన్నికలలో ఓటు వేయమని ఓటర్లను ప్రోత్సహించడానికి ఎన్నికల సంఘం నిరంతరం ప్రచారాలను నిర్వహిస్తుంది. తద్వారా ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తారు. ఇప్పుడు ఇండోర్ జిల్లా అడ్మినిస్ట్రేషన్, స్థానిక వ్యాపార సంస్థలు ఈ దిశలో ఒక అడుగు ముందుకు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఒక ప్రత్యేకమైన చొరవను ప్రారంభించాయి.

దీని కింద నగరంలో ఓటు వేసే ఓటర్లకు పోహా-జలేబీ, నూడుల్స్, మంచూరియా ఉచితంగా తినిపించనున్నారు. దీంతో పాటు వారికి ఉచితంగా ఐస్‌క్రీం, శీతల పానీయాలు కూడా అందజేయనున్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్‌సింగ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన 'ఓటర్ అవగాహన డైలాగ్'లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమయంలో, నగరంలోని వివిధ వ్యాపార సంస్థలు, సంస్థల అధికారులు కూడా ఈ నిర్ణయానికి మద్దతుగా నిలిచారు. జిల్లా అధికారితో పాటు మార్కెట్ అసోసియేషన్, ఫుడ్ అసోసియేషన్, కేఫ్, మాల్, హోటల్ అసోసియేషన్ తదితర వివిధ సంస్థల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఓటింగ్‌లో ఇండోర్‌ను నంబర్‌వన్‌గా నిలపడంతోపాటు ఓటింగ్ ప్రక్రియలో మరింత మంది పాల్గొనేలా అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఇదిలా ఉంటే, ఏప్రిల్ 26వ తేదీన కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ జరగనుంది. ఓటింగ్ శాతం పెంచేందుకు కొన్ని ప్రైవేటు సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని నృపతుంగ రోడ్డులోని నిసర్గ హోటల్‌లో ఓటు వేసిన వారు తమ సిరా గుర్తు చూపిస్తే ఉచితంగా బటర్ దోశ, గీ రైస్, ఒక కూల్ డ్రింక్ ఇవ్వనుంది. ఈ మేరకు ఆ హోటల్ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాగే, బెల్లందూర్‌లోని ఓ పబ్ మరొక అడుగు ముందుకు వేసి ఎన్నికల సందర్భంగా రెండు రోజుల పాటు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఏప్రిల్ 27, 28వ తేదీల్లో ఓటర్లకు ఒక జగ్గు బీర్ ఉచితంగా ఇవ్వనున్నట్టుగా ప్రకటించింది. దీంతోపాటు కొన్ని ఆఫర్లు ఇచ్చింది. ఇక రవాణా విషయంలో ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ర్యాపిడో ఆఫర్లు ఇచ్చింది. ఓటు వేయడానికి వెళ్లాలనుకున్న వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా క్యాబ్ సేవలు ప్రకటించింది. మే 13న అంటే ఓటు వేసే రోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఓటు వేసే వారికి ఉచితంగా పోహా-జలేబీ అందించాలని నగరంలోని చప్పన్ షాప్ అసోసియేషన్ నిర్ణయించింది. అంతేకాకుండా తొలిసారిగా ఓటు వేసే యువతకు ఉచితంగా ఐస్‌క్రీం కూడా అందజేయనున్నారు. ఇది కాకుండా, కృష్ణపుర ఛత్రీ రోడ్ బజరంగ్ మందిర్ సమీపంలోని ఛాయిస్ చైనీస్ సెంటర్ పేరుతో ఓ స్థాపన ఓటు వేసే ప్రజలకు ఉచితంగా మంచూరియన్, నూడుల్స్ తినిపిస్తుంది. ఇక్కడ కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇండోర్‌లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు నీడ, సీటింగ్ ఏర్పాట్లు, చల్లని తాగునీరు, ఫ్యాన్లు-కూలర్‌లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ ఆశిష్‌సింగ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పెంచేందుకు సంస్థలు, సంస్థలు తమ స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో రిటైర్డ్ ఐజీ ప్రమేయం.. సీపీ సంచలన విషయాలు వెల్లడి..



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయిన నిందితులు సమాజం మొత్తానికి హాని కలిగించేలా ప్రవర్తించారన్నారు హైదరాబాద్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ టాపింగ్ కేసులో నలుగురు అరెస్ట్ అయ్యారు. ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధా కిషన్ రావులను ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణకు వచ్చిన వీరు ఎలాంటి ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారని పోలీస్ కమిషనర్ తెలిపారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే వీరిని అరెస్టు చేసినట్టు స్పష్టం చేశారు. త్వరలో రిటైర్డ్ ఐజిని అదుపులోకి తీసుకుంటామని వెల్లడించారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐజి ప్రస్తుతం హైదరాబాదులో లేరని, ఆయన ఎక్కడున్నా సరే త్వరలో రప్పించే ప్రయత్నం చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రిటైర్డ్ ఐజిపై ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఆ ప్రక్రియ సైతం జరుగుతుందని చెప్పారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం అన్ని కేసుల లాగా కాదని అన్నారు. ఇప్పటివరకు ఈ వ్యవహారంపై అరడజన్ ప్రెస్‌నోట్‌లు ఇచ్చామని, ప్రస్తుతం ఈ కేసు గురించి లోతుగా దర్యాప్తు కొనసాగుతుందని నిందితులు ఎవరైనా సరే తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. రెడ్ కార్నర్ నోటీసు అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి రెడ్ కార్నర్ నోటీస్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కొంతమంది ఇప్పటికే రెడ్ కార్నర్ నోటిస్ ఇచ్చారని ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. అలా ప్రచారం చేస్తే నిందితులు అలర్ట్ అయ్యి రెమెడీస్‌ను కనుగొనే అవకాశం ఉందని శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సరైన సమయంలో ప్రెస్ మీట్ పెట్టి అన్ని వివరాలు వెల్లడిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులు అరెస్టు అయ్యారు.

# గాజాలో బయటపడ్డ సామూహిక సమాధులు, వందల శవాలు ఎవరివి?



గాజాలోని నాజర్, అల్-షిఫా ఆసుపత్రుల పరిసరాల్లో బయటపడిన సామూహిక సమాధుల రిపోర్టులు చూస్తే భయం వేసిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ చీఫ్ వోల్కర్ టర్క్ అన్నారు. ఆ మరణాలపై స్వతంత్ర దర్యాప్తునకు వోల్కర్ టర్క్ డిమాండ్ చేశారు. నాజర్ ఆస్పత్రి దగ్గర దాదాపు 300 మృతదేహాలను వెలికితీసినట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు. అయితే, వారు ఎలా మరణించారు? ఎప్పుడు పూడ్చిపెట్టారు? అనే దానిపై స్పష్టత లేదు. మరోవైపు అక్కడ మృతదేహాలను పూడ్చిపెట్టినట్లుగా వస్తున్న వాదనలు నిరాధారమైనవని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఫిబ్రవరిలో ఖాన్ యూనిస్ ప్రాంతంలోని ఓ ఆసుపత్రిలో 'రెండు వారాల ఆపరేషన్' జరిగిందని, ఆ సమయంలో పాలస్తీనియన్లు ఖననం చేసిన మృతదేహాలను పరీక్షించినట్లు ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. ఆ ప్రాంతంలో ఇజ్రాయెలీ బందీలున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని తెలిపింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్: ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఫైటర్లు దక్షిణ ఇజ్రాయెల్‌లోకి చొరబడి దాడి చేశారు. ఈ ఘటనలో 1,200 మంది వరకు పౌరులు చనిపోయారు. 253 మందిని బందీలుగా చేసుకొని గాజాకు తీసుకెళ్లడంతో, ఇజ్రాయెల్ నుంచి దాడులు ప్రారంభమయ్యాయి.

గాజా నుంచి ఇటీవల విడుదలైన పది మంది ఇజ్రాయెలీ బందీలు చాలాకాలం పాటు నాజర్ ఆసుపత్రిలోని బందీఖానాలో ఉన్నామని చెప్పారు. ఇజ్రాయెల్ ఆపరేషన్‌కు ముందు శ్మశాన వాటికల వైపు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నాజర్ ఆసుపత్రి ప్రాంగణంలోనే మృతదేహాలను ఖననం చేయాల్సి వస్తున్నదని అక్కడి సిబ్బంది చెప్పారు. నవంబర్‌లో ఆసుపత్రిపై ఇజ్రాయెల్ మొదటి దాడి జరగడానికి ముందు అల్-షిఫా నుంచి ఇలాంటి రిపోర్టులు వచ్చాయి. యుద్ధం సమయంలో గాజాలోని అనేక ఆసుపత్రుల్లో హమాస్ ఫైటర్లు ఉన్నందున తమ సైన్యం దాడి చేసినట్లు ఇజ్రాయెల్ చెప్పింది. అయితే, ఈ ఆరోపణలను హమాస్, అక్కడి వైద్య బృందాలు ఖండించాయి. విచారణ జరగాల్సిందే: ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ దాడిలో గాజాలో 34 వేల మందికి పైగా చనిపోయారని, అందులో అత్యధికులు పిల్లలు, మహిళలేనని హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్య శాఖ తెలిపింది. నాజర్ ఆసుపత్రి ప్రాంతంలో 283 మృతదేహాలు లభ్యమయ్యాయని, అందులో 42 మృతదేహాల వివరాలు గుర్తించామని పాలస్తీనా అధికారుల నుంచి వచ్చిన రిపోర్టులను ధృవీకరించే పనిలో ఉన్నామని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ప్రతినిధి రవినా శ్యాందాసాని తెలిపారు.

"మృతదేహాలను భూమిలో లోతుగా పాతిపెట్టారని, వాటిని వ్యర్థాలతో కప్పేశారని రిపోర్టు వచ్చింది." అని జెనీవాలో విలేఖరులతో అన్నారు రవినా. "మరణించిన వారిలో వృద్ధులు, మహిళలు, గాయపడినవారు ఉన్నారు, కొందరి చేతులు కట్టేశారు, బట్టలు విప్పినట్లు కనిపిస్తోంది" అని రవినా తెలిపారు. మరణాలపై స్వతంత్ర, ప్రభావవంతమైన, పారదర్శక పరిశోధన జరగాలని వోల్కర్ టర్క్ సూచించారు. ఈ బృందంలో అంతర్జాతీయ పరిశోధకులూ ఉండాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 7న హమాస్‌కు చెందిన సాయుధులు ఇజ్రాయెల్‌లోకి%ఫొటో క్యాప్షన్,అక్టోబర్ 7న హమాస్‌కు చెందిన సాయుధులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి దాడులు చేశారు. ఆసుపత్రులకు ప్రత్యేక రక్షణ ఉన్నా.. అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం ఆసుపత్రులకు ప్రత్యేక రక్షణ ఉంటుంది. పౌరులు, ఖైదీలు, ఇతరులను ఉద్దేశపూర్వకంగా చంపడం యుద్ధ నేరం. యుద్ధ సమయంలో హత్య చేసి, పాతిపెట్టిన మృతదేహాలను పెద్దసంఖ్యలో కనుగొన్నామని పాలస్తీనియన్ల నుంచి రిపోర్టులు అందాయని హమాస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రతినిధి మహమూద్ బసల్ బీబీసీ అరబిక్ గాజా టుడేతో తెలిపారు. ఇజ్రాయెల్ దాడి సమయంలో ఆసుపత్రి ప్రాంగణంలోని స్మశానవాటికను మరొక ప్రదేశానికి మార్చారని చెప్పారు.

"అక్కడి ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం ఒక సామూహిక సమాధి ఏర్పాటు చేసింది, నాజర్ ఆసుపత్రిలోని మృతదేహాలను ఆ సమాధిలో పాతి పెట్టిందని మేం తెలిసింది." అని మహమూద్ బసల్ ఆరోపించారు.

ఇద్దరి బంధువుల మృతదేహాలను ఖాన్ యూనిస్ నుంచి ఇజ్రాయెల్ దళాలు తీసుకెళ్లాయని, ఆ మృతదేహాల కోసం వెతుకుతున్నానని గాజా టుడేతో మరో వ్యక్తి తెలిపారు. "నేను వారి మృతదేహాలను ఒక అపార్ట్‌మెంట్‌లో పాతిపెట్టిన తర్వాత ఇజ్రాయెల్ దళాలు వచ్చి, వారి మృతదేహాలను తీసుకెళ్లాయి" అని ఆయన అంటున్నారు.

"ప్రతిరోజు మేము వారి శరీరాల కోసం వెతుకుతున్నాం, కానీ దొరకడం లేదు" అని అన్నారు. "పాలస్తీనా మృతదేహాలను ఐడీఎఫ్ ఖననం చేసిందనే వాదన నిరాధారమైనది" అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. "నాజర్ హాస్పిటల్ ప్రాంతంలో ఐడీఎఫ్ ఆపరేషన్ సమయంలో బందీలను, తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడానికి అక్కడ పాలస్తీనియన్లు పాతిపెట్టిన శవాలను పరిశీలించారు" అని తెలిపింది. "బందీలున్నారని ఇంటెలిజెన్స్ సూచించిన ప్రదేశాలలో ఆ పరీక్షలు చేశాం. మరణించిన వారి గౌరవాన్ని కాపాడుతూ అది జరిగింది. మృతదేహాలను పరీక్షించిన అనంతరం, ఇజ్రాయెల్ బందీలకు చెందని వాటిని తిరిగి అప్పగించాం" అని ఐడీఎఫ్ తెలిపింది. దాడి సమయంలో ఆసుపత్రిలో ఉన్న దాదాపు 200 మంది ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది. బ్రాయెల్ బందీల కోసం దాచిన మందుగుండు సామగ్రితో పాటు ఉపయోగించని మెడిసిన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పింది. ఈ ఆపరేషన్ ఆసుపత్రికి, రోగులకు, వైద్య సిబ్బందికి హాని కలిగించకుండా జరిగిందని ఐడీఎఫ్ తెలిపింది. అయితే, తమను అవమానించారని, కొట్టారని, చల్లటి నీళ్లను మీద పోశారని గత నెలలో ముగ్గురు వైద్య సిబ్బంది బీబీసీతో తెలిపారు. దాడి సమయంలో నిర్బంధించి గంటల తరబడి మోకాళ్లపై నిలబెట్టారన్నారు. నాజర్ ఆసుపత్రిని ఐడీఎఫ్ అదుపులోకి తీసుకోవడంతో రోగులను చూసుకోలేకపోయామని, నీరు, విద్యుత్, ఇతర సామగ్రి లేకపోవడంతో 13 మంది మరణించారని వైద్యులు చెప్పారు. ఏప్రిల్ 1న గాజా నగరంలోని అల్-షిఫా ఆసుపత్రి నుంచి ఇజ్రాయెల్ దళాలు ఉపసంహరించుకున్నాయి, రెండు వారాల పాటు సాగిన దాడిలో ఆసుపత్రి చుట్టుపక్కల 200 మంది ఉగ్రవాదులను చంపేశామని ఐడీఎఫ్ తెలిపింది. మరో 500 మందికి పైగా అదుపులోకి తీసుకున్నామని, ఆసుపత్రిలో ఇంటెలిజెన్స్ ఆయుధాలూ కనుగొందని చెప్పింది. దు రోజుల తర్వాత అల్ షిఫా ధ్వంసమైందని, అక్కడి చాలా భవనాలు దెబ్బతిన్నాయని, అత్యధిక సంఖ్యలో పరికరాలు ఉపయోగించలేకుండా నాశనమయ్యాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. "అత్యవసర విభాగం, అడ్మినిస్ట్రేటివ్, సర్జికల్ భవనాల వెలుపల సమాధులు తవ్వారు, చాలా మృతదేహాలను వాటి అవయవాలు కనిపించేలా పాక్షికంగా ఖననం చేశారు" అని కూడా పేర్కొంది. ఇజ్రాయెల్ ఆసుపత్రిని ముట్టడించిన సమయంలో రోగులను అధ్వాన్నమైన పరిస్థితులలో ఉంచారని, సంరక్షణ లేకపోవడం, వైద్యులపై ఆంక్షలతో దాదాపు 20 మంది రోగులు మరణించినట్లు హాస్పిటల్ యాక్టింగ్ డైరెక్టర్‌ను ఉదహరిస్తూ డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. రెండు సమాధుల్లో మొత్తం 30 మృతదేహాలను పూడ్చిపెట్టారని, వాటిలో 12 మృతదేహాల ఆనవాళు గుర్తించామనే రిపోర్టులను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం పరిశీలించిందని రవినా శ్యాందాసాని తెలిపారు.

అల్-షిఫా పరిసరాల నుంచి 381 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, అయితే ఆసుపత్రి మైదానంలో ఖననం చేసిన మృతదేహాల సంఖ్యను అందులో చేర్చలేదని గాజా సివిల్ డిఫెన్స్ ప్రతినిధి ఏప్రిల్ 9న సీఎన్ఎన్ వార్తాసంస్థతో చెప్పారు.

గత కొన్నిరోజులుగా రఫాపై జరుగుతున్న ఇజ్రాయెల్ దాడులు, యుద్ధాన్ని మించిపోయిందని, ఎక్కువగా పిల్లలు, మహిళలను చంపారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ అన్నారు. యుద్ధ బాధితుల్లోని 15 లక్షల మంది పౌరులు ఆశ్రయం పొందుతున్న రఫాపై ఇజ్రాయెల్ భూ దాడిపై టర్క్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది అంతర్జాతీయ మానవతా చట్టం, మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించడమేని తెలిపారు. దీనిపై స్పందించిన ఐడీఎఫ్.. అక్కడి హమాస్ సైనిక, పరిపాలనా స్థావరాలను నాశనం చేస్తున్నట్లు తెలిపింది. ఐడీఎఫ్ అంతర్జాతీయ చట్టాలను అనుసరిస్తుందని, పౌరులకు హాని జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపింది.

# ఇరాన్, ఇజ్రాయెల్.. ఎవరి దగ్గర ఆయుధాలు ఎక్కువ?

ఈ రెండు దేశాల పరస్పర దాడులతో మధ్యప్రాచ్యంలో మరోసారి భయాందోళనలు పెరిగాయి. ఇరాన్ చేసిన దాడితో ఇజ్రాయెల్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో నష్టం జరగలేదు. కానీ, సుదూర ప్రాంతం నుంచి 300కి పైగా పేలుడు పదార్థాలతో దాడి చేయగల సామర్థ్యాన్ని ఇరాన్ ప్రదర్శించింది. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రాంతంపై ఇజ్రాయెల్ క్షిపణితో దాడి చేసిందని అమెరికా చెప్పింది. అయితే, చిన్న డ్రోన్లు మాత్రమే తమ భూభాగం వైపు వచ్చాయని, వాటిని కూల్చేశామని ఇరాన్ పేర్కొంది. ఈ రెండు దేశాల మధ్య కొంతకాలంగా ఉద్రిక్తతలు పెరుగుతూ వస్తున్నాయిఇరాన్ తన అనుబంధ గ్రూపుల ద్వారా ఇజ్రాయెల్‌పై దాడులు చేయిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. అలాగే, ఇరాన్ సంబంధిత ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోందనే అభియోగాలు ఉన్నాయి. పరస్పర ఆరోపణలతో ఈ దేశాల మధ్య చాలా కాలంగా ప్రచ్ఛన్న యుద్ధంలా ఉన్న పరిస్థితి తాజా పరిణామాలతో తీవ్రరూపం దాల్చింది.

ఈ ఘర్షణ వాతావరణం మరింత తీవ్రమవుతుందేమోననే ఆందోళనలు ఉన్నాయి. కింద పేర్కొన్న అంశాల ఆధారంగా ఈ ప్రశ్నను బీబీసీ అంచనా వేసింది. అయితే, బహిర్గతం కాని, రహస్యంగా ఉంచిన ఏదైనా ప్రత్యేక సామర్థ్యం ఏ దేశమైనా కలిగి ఉండే అవకాశం ఉంది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్) వివిధ అధికారిక, ఇతర పద్ధతుల ద్వారా రెండు దేశాల మిలిటరీల ఆయుధ సంపత్తిని బేరీజు వేసి అత్యుత్తమ అంచనాలను రూపొందించింది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంటి ఇతర సంస్థలు కూడా అంచనాలు రూపొందిస్తాయి. అయితే, తరచుగా గణాంకాలు అందజేయని దేశాల అంచనాలు మారొచ్చు. అయితే, ప్రపంచవ్యాప్తంగా దేశాల సైనిక బలాన్ని అంచనా వేసేందుకు ఐఐఎస్ఎస్‌ను బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తున్నట్లు పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఓస్లో(పీఆర్ఐఓ)కి చెందిన నికోలస్ మార్ష్ తెలిపారు. ఇజ్రాయెల్, ఇరాన్ జనాభా, రక్షణ బడ్జెట్లు ఐఐఎస్ఎస్ ప్రకారం, ఇజ్రాయెల్ తనరక్షణ కోసం ఇరాన్ కంటే ఎక్కువ ఖర్చు చేస్తోంది. 2022, 2023లో ఇరాన్ రక్షణకు కేటాయించిన బడ్జెట్ ఏడాదికి దాదాపు 7.4 బిలియన్ డాలర్లు కాగా, ఇజ్రాయెల్ రెండింతల కంటే ఎక్కువ, దాదాపు 19 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు ఐఐఎస్ఎస్ పేర్కొంది. ఇజ్రాయెల్ రక్షణ వ్యయం దాని స్థూల జాతీయోత్పత్తితో పోల్చినా ఇరాన్ కంటే రెట్టింపు ఉంది. యుద్ధం కోసం ఇజ్రాయెల్ వద్ద 340 సైనిక విమానాలు సిద్ధంగా ఉన్నాయని ఐఐఎస్ఎస్ గణాంకాలు చెబుతున్నాయి. కచ్చితమైన వైమానిక దాడుల్లో ఈ విమానాలు ఉపయోగపడతాయి. ఇజ్రాయెల్ వద్దనున్న సైనిక విమానాల్లో సదూరం నుంచి దాడులు చేసే ఎఫ్-15 విమానాలు, ఎప్-35 అత్యాధునిక రహస్య విమానాలు ఉన్నాయి. ఇవి రాడార్ నుంచి కూడా తప్పించుకోగలవు. వేగంగా దాడి చేయగలవు. ఇరాన్ వద్ద సుమారు 320 యుద్ధ సామర్థ్యపు విమానాలు ఉండొచ్చని ఐఐఎస్-ఎస్ అంచనావేస్తుంది.

1960 నాటికి చెందిన జెట్స్, ఎఫ్-4లు, ఎఫ్-5లు, ఎఫ్-14లు కూడా ఇరాన్ వద్ద ఉన్నాయి. అయితే, ఈ పాత విమానాల్లో ఎన్ని ప్రస్తుతం ఎగురుతున్నాయన్న విషయంలో స్పష్టత లేదని పీఆర్ఐఓ నికోలస్ మార్ష్ తెలిపారు. ఎందుకంటే, పాడైన వీటి విడి భాగాలకు మరమ్మత్తులు చేయించడం కష్టం. ఎఫ్-14 టామ్‌కాట్‌ను 20 ఏళ్ల క్రితమే అమెరికా వైమానిక దళం నిలిపివేసింది. కానీ, ఇరాన్‌లో మాత్రం ఇంకా సర్వీసుల్లో ఉంది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లలో చాలావాటిని కూల్చేశామన్న ఇజ్రాయెల్‌దేశ రక్షణ మంత్రిత్వ శాఖలో ఇజ్రాయెల్ క్షిపణి రక్షణ సంస్థను క్షిపణి ఇంజనీర్ యుజి రుబిన్ స్థాపించారు. శనివారం ఇజ్రాయెల్ పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను, డ్రోన్లను సుమారు అన్నింటినీ ఐరమ్ డోమ్, అంతర్జాతీయ మిత్ర దేశాలు కూల్చేయడం చూసిన తర్వాత తనెంత సురక్షితంగా భావించానో ప్రస్తుతం జెరూసలేం ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజీ అండ్ సెక్యూరిటీ సీనియర్ రీసెర్చర్‌గా ఉన్న యుజి రుబిన్ తెలిపారు. "నేనెంతో సంతృప్తికరంగా, సంతోషంగా భావించాను. లక్ష్యాలకు వ్యతిరేకంగా ఇది పనిచేసింది. ఇది షార్ట్ రేంజ్ మిసైల్ డిఫెన్స్. మరే ఇతర వ్యవస్థకు కూడా ఇది సమానం కాదు" అని చెప్పారు. ఇరాన్ ప్రయోగించిన 300కి పైగా క్షిపణులను, డ్రోన్లను ధ్వంసం చేసేందుకు ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ సాయం చేసింది. ఇజ్రాయెల్ నుంచి ఇరాన్ ఎంత దూరంలో ఉంది? ఇరాన్ నుంచి 2,100 కి.మీలకు పైగా దూరంలో ఇజ్రాయెల్ ఉంది. ఇజ్రాయెల్ కంటే ఇరాన్ చాలా పెద్ద దేశం. జనాభా పరంగా ఇజ్రాయెల్ కంటే పదింతలు ఎక్కువగా ఉంటుంది. ఇజ్రాయెల్‌తో పోలిస్తే ఇరాన్‌లో ఆరింతలు ఎక్కువ మంది సైనికులున్నారు. ఇరాన్‌లో 6 లక్షల మంది సైనికులుంటే, ఇజ్రాయెల్ వద్ద 1,70,000 మంది ఉన్నట్లు ఐఐఎస్ఎస్ చెప్పింది. ఇజ్రాయెల్ దేశంపై దాడి చేసేలా ఇరాన్ క్షిపణులు దూసుకొచ్చాయి. ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని మధ్య ప్రాచ్యంలో అత్యంత భిన్నమైనదిగా, అతిపెద్దదిగా భావిస్తారు. ఇరాన్ వద్ద 3 వేలకు పైగా బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని 2022లో అమెరికా సెంట్రల్ కమాండ్‌కు చెందిన జనరల్ కెన్నెత్ మెకెంజీ చెప్పారు. ఇజ్రాయెల్ కూడా పలు దేశాలకు క్షిపణులను ఎగుమతి చేస్తుందని సీఎస్ఐఎస్ మిస్సైల్ డిఫెన్స్ ప్రాజెక్ట్ తెలిపింది. 1980 నుంచి 1988 మధ్యకాలంలో సరిహద్దు దేశమైన ఇరాక్‌తో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ తన క్షిపణి వ్యవస్థలు, డ్రోన్లను అభివృద్ధి చేసుకునేందుకు విస్తృతంగా పనిచేస్తుంది. షార్ట్, లాంగ్ రేంజ్ క్షిపణులను, డ్రోన్లను ఇది అభివృద్ధి చేసింది. వాటిలో చాలా వరకు ఇటీవల ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. హూతీ రెబల్స్ సౌదీ అరేబియా లక్ష్యంగా చేసుకున్న క్షిపణులను ఇరాన్ తయారు చేసినవేనని అనలిస్ట్‌ల పరిశీలనలో తెలిసిందిఇజ్రాయెల్ దేశం ఇరాన్‌తో గ్రౌండ్‌లోకి దిగి పోరాటం చేయదని డిఫెన్స్ ఐ ఎడిటర్ టిమ్ రిప్లీ చెప్పారు. "ఇజ్రాయెల్‌కు అతిపెద్ద ప్రయోజనం దాని వైమానిక శక్తి, ఆయుధాలే. ఇరాన్‌లో కీలక లక్ష్యాలపై వైమానిక దాడులు చేసే సామర్థ్యం దీనికి ఉంది" అని తెలిపారు. ఇజ్రాయెల్ నింగి నుంచి జరిపే దాడులతోనే కీలక అధికారులను చంపేయగలదని, ఆయిల్ ఇన్‌స్టాలేషన్స్ ధ్వంసం చేయగలని చెప్పారు. గతంలో ఇరాన్ మిలటరీకి చెందిన ఉన్నతా అధికారులు, పౌర నాయకులు వైమానిక దాడుల్లోనే చనిపోయారు.

ప్రముఖ ఇరాన్ అధికారులను లక్ష్యంగా జరిపిన చాలా దాడులకు ఇజ్రాయెల్ బాధ్యత వహించడం లేదు. అంతేకాక, తానే ఈ దాడులు చేశానన్న విషయాన్ని కూడా ఖండించడం లేదు.

ఇరాన్ నావిక దళాల వద్ద 220 నౌకలు, ఇజ్రాయెల్ వద్ద సుమారు 60 నౌకలు ఉన్నట్లు ఐఐఎస్ఎస్ చెబుతోంది. సైబర్ దాడులు

సైబర్ దాడుల్లో ఇరాన్ కంటే ఎక్కువగా నష్టపోయింది ఇజ్రాయెలే. ఇజ్రాయెల్‌తో పోలిస్తే ఇరాన్ రక్షణ వ్యవస్థ సాంకేతికపరంగా తక్కువ అభివృద్ధి చెందింది. దీంతో ఇజ్రాయెల్ సైన్యంపై ఎలక్ట్రానిక్ దాడి ఎక్కువగా జరగనుంది. "అంతకుముందు కంటే సైబర్ దాడుల తీవ్రత పెరిగింది. కనీసం మూడింతలు ఎక్కువగా ఈ దాడులు జరిగాయి. ఇజ్రాయెల్ ప్రతి రంగంపై ఈ సైబదర్ దాడులు జరిగాయి. ఈ యుద్ధంలో ఇరాన్, హిజ్బొల్లా(లెబనాన్ మిలటెంట్, పొలిటికల్ ఆర్గనైజేషన్) మధ్య సహకారం పెరిగింది" అని ఇజ్రాయెల్ ప్రభుత్వ నేషనల్ సైబర్ డైరెక్టరేట్ తెలిపింది. అక్టోబర్ 7 నుంచి 2023 ఏడాది ముగిసే నాటికి 3,380 సైబర్ దాడులు జరిగినట్లు ఇది రిపోర్టు చేసింది. ఇరాన్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఒక నెలలోనే సుమారు 3,380 సైబర్ దాడులు జరిగాయని ఇరాన్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ అధినేత, బ్రిగేడియర్ జనరల్ ఘోలమ్రెజా జలాలి చెప్పారు. దేశవ్యాప్తంగా సైబర్ దాడులతో పెట్రోల్ స్టేషన్లలో అంతరాయం నెలకొందని ఇరాన్ ఆయిల్ మంత్రి డిసెంబర్‌లో తెలిపారు. ఇజ్రాయెల్‌కు సొంతంగా అణు ఆయుధాలున్నట్లు అంచనాలున్నాయి.